చిన్నకథ

ఇది ఇప్పటి కథ కాదు

ఇది ఇప్పటి కథ కాదు. ఆ కాలంలో జరిగిన కథ! పూర్వం భారతదేశంలో ఒక భాగాన్ని పురుషోత్తముడనే రాజు పాలిస్తున్నాడు. అతడు సర్వ విద్యల్లోనూ ఆరితేరినవాడు. అయితే అతడింత విద్యావంతుడో అంత నక్రబుద్ధి కలవాడు! అతని కభిమాన విద్య సంగీతము. దేశ దేశాల నించీ, నిత్యం సంగీత విద్వాంసులొచ్చి పురుషోత్తముడిచే సత్కారంపొంది వెళ్ళాలిందేవాళ్ళు.

ఎంత ఎక్కువగా సంగీత విద్వాంసులను సత్కరిస్తున్నా, కవి పండితులని నాదరించేవాడు కాదు పురుషోత్తముడు. అందువల్ల పండిత గోష్ఠులూ, గాన కచేరీలకూ ఆయన ఆ స్థానం ఆటపట్టయింది. ఎవరి నోటవిన్నా పురుషోత్తముని వితరణా ప్రశంసే!!

అయితే, యింత సాహితీ ప్రియుడూ, సరసుడూ, రసజ్ఞుడూ, సహృదయుడూ అనిపించుకుంటున్న పురుషోత్తముడు తన కొలువులో వుండే 'కలంజీవులు, కష్ట జీవులు' నన తనవారి వంత ఎక్కువగా ఆదరించేవాడు కాడు. పైగా ఒకరి యందొకరికి అసూయాభావం పెంగేలా తయారుచేసి పెట్టాడు. అందువల్ల ఆయనతో ఏకాంతం స్వతంత్రించి మాట్లాడగల్గిన వ్యక్తులైన "మంత్రిగారు పరీగా తన బాధ్యతను నిర్వర్తించడంలేదనీ, మంత్రిగారూ, సేనానాయకుడూ, కూడబలుక్కుని తాసీల్దార్లు, శస్త్రచికిత్సకులతో లాలూచీ అయి, కొక్కనంలో పడాల్సిన బోలెడంత ధనాన్ని స్వాహా చేసేస్తున్నారనీ,

ఆ ద్వారపాలకుడి దగ్గర్నుంచి, ఇలా మంత్రి సేనానాయకుల పక్షమై మీరు సంగీత సాహిత్య సమావేశాల్లో తలమునకలైన ఆనందంలో ఉంటూ ఉంటే దివాణం దోచేస్తున్నారు!" అనీ చాడీలు చెప్పేస్తూ వుండేవాళ్ళు.

ఒక రోజున ఒకరొచ్చి, ఇలాగే రహస్యంగా రాజాగార్ని కల్సుకుని ఉన్నపీ లేనీపీ ఏవో నాలుగు కెప్పి, రాజాగారి మెప్పు పొందాలని పై విధంగానే ఒక పాఠం ఒగిశాడు!

"ఓహో! అలాగా! చెప్పినందుకో ఇన్నాళ్ళ నించీ! అయితే, నువ్వు ఏ డిపార్టుమెంటులో పని చేస్తున్నావ్?"

"నేను....నేనా....సేనా నాయకుని తగ్గరున్నానండీ! హి...హీ!"

"చాలా శ్రద్ధగానే భోగట్టా చేశావ్! మిలాంటి నిస్వార్థ సేవకు లుండబట్టే దివాణం దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది సంగీత, సాహిత్య సభలతో,..శభాష్!" అని అతణ్ణి అమితోత్సాహపరిచారు రాజాగారు.

అత డిలా చెప్పుకుపోతున్నాడు:

"ఈ తంతంతా చూస్తూవుంటే మీకూ, మీ రాజ్యానికీ గొప్ప అన్యాయం జరిగిపోతోందని బాధ గలిగి, మిమ్మల్ని ఏకాంతంగా కల్సుకోవాలని ఎన్నితోజులుగానో ప్రయత్నించాం, నేటికి సవలుడ తయారుగా! తమ చిత్తం!"....అని చేతులు కట్టుకు నించున్నా డతడు.

"చాలా బాగుంది! విషయ సేకరణమాత్రం చూపకు! నీవైనా వింతలు, విశేషాలూ వుంటే—ఎప్పటి కప్పుడు మనవి చేస్తూ ఉండు! నిజంగా మీలాంటి స్వామిభక్తులుండబట్టే మన సంస్థానం ఏ అవాంతరమూ లేకుండా, రాజ్యకార్యాలు నిర్వర్తిస్తోంది! లేకపోతే ఎప్పుడో....ఆ! నువ్వు చాలా మంచి పని చేశావు వెళ్ళరా" అని వాణ్ణి పొగిడేసి పంపించాడు పురుషోత్తముడు.

* * * *

పురుషోత్తముడి గుణాలన్నీ పుట్టుకతో వచ్చినవేనా, అవన్నీ పెట్టుడు గుణాలా! లోకాన్ని—తన రాజ్యంలో ప్రజలను నమ్మించడానికే తన వితరణా, సాహిత్య ప్రియత్వం ప్రదర్శిస్తున్నాడు. కైటభాణ్ణికంత ఉదారంగా వాలుగు డబ్బు లిస్తూతో తన వొకర్లనంత హీనంగానూ, క్రౌర్యంగానూ చూస్తాడు. తన మేలు తలచి పనిచేసే ఏ వ్యక్తినీ విశ్వసించడు.! ఏవో కల్లబొల్లి కబుర్లు చెప్పేవారికే ఆదరణ చూపిస్తాడు, కడకు ప్రమాదించేవాడు వాడేనని తెలిక. ఇది ఆయన కొక నరదాగా, అలవాటుగా, అప్లీదంగా ఉండేది.

దీనివల్ల అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, అసంతృప్తి పెరిగింది. పని కుంటుబడడం మొదలెట్టింది. ఎవరిసిటో ఏదో అక్కర్లేని విషయాలు పుట్టించి రాజాగారికి చేరవేయడం తప్పించి ఎవరి బాధ్యతను వారు నిర్వర్తించడం లేదు! అలా చేస్తున్న ప్రతి మానవునికీ అనుకోకుండా నైతికం పెరిగిపోతోంది! చాంతా వాడు సొంతం నిర్బరిసడం మొదలెట్టేవాడు. ఇలా కొద్ది రోజులు నూడ్డం, తరువాత మరి ప్రభుత్వ కార్యాలు జరగాలిగా! అందుకని ఇంకొక వ్యక్తిని తెచ్చి చెయ్యమనడం, వాడూ తప్పడమే! ఇలా సంఖ్య పెరగడమే గాని, కార్య నిర్వహణలో సూత్రం ఏ విధమైన మార్పూ రావడం లేదు.

ఈ తమాషా అంతా ఎప్పుడో కనిపెట్టిన మనవి మంత్రిగారు, రాజాగారికో గుణపాఠం నేర్పాలని మనసులో అనుకుని ఒకనాడు రాజాగార్ని ఏదో సందర్భంలో కల్సుకున్నప్పుడు కొన్ని అత్యవసర మార్పులు సూచించారు—అయితే ఇవన్నీ ఆయన విజడని బాగా తెలిసేవున్నా—చివరి ప్రయత్నంగా.

రాజాగారు ఒక్క విషపు నవ్వు నవ్వి వూరుకున్నారు.

పెద్దలు మంత్రిగారు శిరఃచంపనం చేసి వెళ్ళిపోయారు.

* * * *

కొద్ది రోజులకు రాజాగారి కొక క్రింది ఉద్యోగుల్లో వుండే మనవి తంత్రజ్ఞుడు, వ్యంతి సలహాదారుగా వచ్చి చేరిపోయాడు. ఆనాటినుంచి రాజాగారు, యాంత్రికంగా, బొమ్మవలుగా తయారయిపోయాడు. ఆ సలహాదారు ఆఖరికి "ఈ పూట మీరు భోజనం చెయ్యకుండి మీ ఆరోగ్యం చెడిపోతుంది" అని మహా వైద్యుడిలా సలహా చెప్పినా శిరసావహించే స్థితికి వచ్చాడు రాజా.

ఏ పాట పుట్టాలా ఎరగని వాళ్ళంతా చూస్తూ నిస్తుపోయే వాళ్ళు. గది లోపల జరిగే భాగవతం! ఇక వీధి కెక్కితే రాజాగారి గుణగానపద గురించిన పాడ్తలు ఆగడ్తలు దాటిపోతూండేవి! అర్థం వాల కెవడన్నా అనూయకుడు, ఏదన్నా బయట పెడ్తే, వీధిల్లో వాళ్ళు వాణ్ణి పిచ్చివాణ్ణిచేసి తిట్టే వాళ్ళు. అందువల్ల సౌధ్యమైనంతవరకూ ఎవరూ ఏ విధంగానూ వీధికెక్కడం జరిగేదు గాదు. పరసులైనవాళ్ళు సమాధానం చెప్పుకుని వూరుకునేవాళ్ళు. ఇక విరసుల మాట చెప్పక్కర్లేదు. వాళ్ళు ఎలాఎకీవి రాజాగార్నే కల్సుకుని రాజకీయాలు చర్చించేవాళ్ళు. సలహాదారున్నాడుగా అన్నట్టే సమర్థించడానికి?... ఆయన ఆజ్ఞం పోస్తూండేవాడు.

సలహాదారు సాయంత్రాలప్పుడు రాజాగార్ని కల్సుకుని మంత్రిగార్కి ఎవరు పెట్టాలన్న వూహ రాజాగారి బుర్రలో పుట్టేలా ప్రయత్నించాడు. అసలే ద్వారపాలకాది తంత్రజ్ఞుల ద్వారా, మంత్రి మంచిమీద అనుమానం కలిగిన రాజాగారు, సలహాదారుడు చెప్పిన సలహా శిరసావహించారు. అయితే కొత్త వ్యక్తిని విర్లయించే బాధ్యత ఎవరి కప్పగించాలి? అన్న సమస్య రాజాగారి బుర్రలో జయర్జేరింది.

ఆ సమస్యను కూడా అతి తేలివితేటలు కలిగిన ఆ సలహాదారు రాజాగారి ముఖం చూడగానే, ఆయన చెప్పకుండా గ్రహించాడు. గ్రహించడ మేమిటి? విడదీశాడు. ఏమని? నే నున్నాను. లేదా యువరాజా రున్నారు. "దీని కింత ఆలోచన ఎందుకు మహారాజా?" అన్నాడు సలహాదారు విషపెంచిన తెల్ల కలువల ముఖం పెట్టి.

రాజాగారు "శ్రీ శ్రీ!" అన్నారు ఆనందం అంచుల పొంగిపోగా.

వాటి ఏకాంత సమావేశం సమాప్తం చేసి, ఇద్దరూ విడిపోయారు.

* * * *

ఈ సంగతులన్నీ లుంత క్రితమే అవగతం చేసుకున్న రాణి, యువరాజు ఏకాంతంగా మంత్రిగార్ని కల్సుకున్నారు. ఎలాగైనా ఈ పరిస్థితులు మార్చాలనుకున్నారు. లేకపోతే రాజ్యం నాశనమ్మా అయిపోతుందని అనుమానం వేసింది రాణికి. మంత్రిగార్ని సలహా అడిగింది. కొత్త మంత్రి ఏర్పాటు ఎలా చేసి, ఆయనకు తృప్తి కల్గించాలి—తరువాత ఆయన పడిపించిన వ్యవహారాల్నీ సీరపాటిని ఎలా నిరూపించాలి—అన్న విషయాల్ని గూర్చి మంత్రిగారూ, రాణిగారూ ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చారు. ఆ విధంగా చేస్తే మన వ్యవహారాలన్నీ పక్కబడతాయని మంత్రిగారు సలహా చెప్పారు. రాణి, యువరాజు సరేనని ఒప్పుకుని తిరిగి వచ్చేశారు మంత్రి వూహకు సంతోషిస్తూ.

* * * *

ఆనాడు రాజాగారు పండిత సభలో సమస్యా పూరణల మజాలో వున్నారు. కొత్తగా ఒచ్చిన ఇద్దరు కవులను పరీక్షిస్తున్నారు. ఆ సమయంలో వారి ఆనందానికి అంతులేదు. మహాహాత్మాహాలో ఉన్నారు. సలహాదారు, రాజాగారితో సమంగా బుర్రూపుతున్నాడు ఏం తోకేశాపోయినా.

ఇంతలో యువరాజు కొత్త మంత్రిని వెంట బెట్టుకుని సభాస్థలికి వచ్చాడు. సలహాదారు వారిద్దరికీ ఉచితాసనం చూపించారు. ఇద్దరూ ఆసీనులైనారు.

రాజాగారు కొత్త మంత్రి వంక పరీక్షగా చూచారు. వల్లని విడుసైన గడ్డం, దీర్ఘ నాసిక, పచ్చని శరీరచ్ఛాయ, అందమైన కళ్ళు, గంభీరమైన ముఖం, పూర్ణానుకూలైన బాహువులు, నవ మన్మథునిలా ఉన్నాడు కొత్త మంత్రి. బాల

శ్రీ

శ్రీనివాస కాశ్యప

మరుకుతనం, కరకుతనం గోచరిస్తున్నాయి ఆయన చూపుల్లో, రాజాగారు, యువరాజు నిర్ణయానికి మనస్సులో సంతృప్తి చెందారు. ఆలోచనల ఇరుకులో, సింహాసనంమీద ఆటూ, ఇటూ కొంచెం సర్దుకుని, సభాసదుల వద్దేశించి ఇలా అన్నారు:

"మహాజనులారా! నేటి మన సాహిత్యగోష్ఠి అత్యంత ఆనందదాయకంగా జరిగిపోయింది!! ఇవాళే మనకు కొత్త మంత్రిగారు విచ్చేశారు. వారితో అనవర రాజకీయాలు చర్చించాల్సి వుంది. గనుక అంతటితో సభ చాలిద్దాం. మీ రంతా ఇంతోసేపూ సభలో పాల్గొని ఆనందించి వన్నానం దింపచేసినందుకు మిమ్మల్నందర్నీ అభినందిస్తున్నాను!" అని రాజాగారు పండితులను తగు విధంగా సత్కరించి కొత్త మంత్రితో కలసి సమాలోచన మందిరానికి వెళ్లిపోయారు. యువరాజు వారి నుసరించాడు. సలహాదారు వల్లగా ఇంకోపేపు జారుకున్నాడు.

అనారు కొత్త మంత్రి బాల సాహిత్య పోటీ ఏర్పాటు చేశాడు. దేశంలో వున్న పిల్లలందరూ పోజరయారు దివాణానికి. మంత్రిగారు ఒక్కొక్కరు వ్రాసింది, పరిశీలించి రాజాగారికి అందిస్తున్నారు. రాజాగారు ఒక్కొక్క కవనవీ అటూ ఇటూ త్రిప్పిచూచి ఆయన ప్రముఖ సలహాదారు కందిస్తున్నారు. రాజాగారు అన్ని రచనలూ చూచారు. అయినా, ఏది బహుమతి కర్హమైందో నిర్ణయానికి రాలేక, తదేక ధ్యానంలో ఉన్నారు.

మంత్రిగారు మాటాడ కూరుకున్నారు.

సలహాదారు ఇచ్చిన కాగితాలనన్నిట్నీ బొత్తిగా పట్టుకుని రాజా ప్రతిమలా కూర్చున్నాడు. సభ నీమ కదిలినా తెలిసేటంత నిశ్శబ్దంగా వుంది.

ఇంతలో బాల సంఘ అధ్యక్షుడు, కొందరు పాటలు పాడతారని చెప్పాడు. అందుమీదట రాజాగారు పాడమని ఆజ్ఞాపించారు. ఒక పన్నెండేండ్ల బాలిక ఒక చక్కని పాట రాగయుక్తంగానూ, అభినయంతోనూ పాడి, వినేవారి నందరినీ ముగ్ధులను చేసివేసింది! రాజాగా రా పాట విన్నారు. అంతక్రితం తాము పరిశీలించిన నాటికన్నా ఇది సాహిత్యంలోనూ, నీతి గరపటంలోనూ చక్కని ప్రబోధగీతంలా అనిపించింది. ఆ గీతం రాజాగారి నెందుకో ఆలోచనలో పడవేసింది.

ఆ బాలిక పాట ముగించి కూర్చుంది. శ్రోతలంతా రాజాగా రేదో ఆలోచిస్తున్నట్లుంటే ఆయనవంకే చూస్తున్నారు ఏమి చెబుతారోనని. రాజాగారు ఉత్సాహంగా సింహాసనం మీంచి లేచి నించుని ఇలా అన్నారు:

"సభికులారా! ఇవాళ్టి సమావేశం చాలా సంతోషంగా,సంతృప్తికరంగా జరిగింది. ఇన్నాళ్ళూ పెద్దల కవిత్వాన్నే విని ఆనందించడం వాకు తెలుసు. కాని, వసివారిలో ఇలాంటి కవితా పరవ్వతి ఉంటుందన్నది ఇవాళే తెలుసుకున్నాను. అన్ని రచనల్నీ ఇంకా పరిశీలించవలసి వుంది. రేపు సభలో తెలియపరుస్తాము. మన కొత్త మంత్రిగారూ, నేనూ రేపు పరిశీలించి, ఏది అర్హమైన రచనో నిర్ణయిస్తాము. ఇవాళ్టికి సమావేశం చాలిద్దాము" అని రాజాగారు గంభీరంగా ఉపన్యసించి అతఃపురంవేపు సాగారు.

వారి వెనకే అంతా గృహోన్ముఖు లయారు.

* * * *

ఆ బాలిక పాటలోని అర్థం ఇది: "మానవులు సత్యాన్ని విశ్వసించినంత త్వరగా సత్యాన్ని నమ్మలేరు! అది సత్యానికన్నా మధురంగా ఉంటుంది! దాని దాన్ని—ఒక్క విచక్షణా జ్ఞానంతోనే తెల్సుకోగలగాలి. అది తెల్సుకున్నవాడు మానవ లోకాన్ని స్వర్గతుల్యం చెయ్యగలడు. కాని, అది అందరికీ అలవడదు. అలాంటివాడు (అది అలవడినవాడు) ప్రభువు కాగలడు. అటువంటి ప్రభువు కల్గిన ప్రజలు ధన్యులు.

ఈ పాటను గురించే రాజాగారా రాత్రి అంతా ఆలోచించారు. వసివారిలో వుండే పొరిత్వానికి అబ్బురపడ్డారు. "తాను, తన సలహాదారు, ఇంకెవడో చెవలాలు, మంత్రిమీద, సేనానాయకుడిమీద, తహసీల్దార్లమీద చివేవో చెప్తే అవన్నీ సత్యాలనే—దాళల చివీ లేకుండానే విశ్వసించాడు. మంత్రిని మార్చించాను. ఆయన ఎన్ని ఇబ్బందుల్లో రాజ్యాన్ని కాపాడాడు? సేనా నాయకుణ్ణి ఆలోచించానా? ఎంత కృతఘ్నుణ్ణి! నే నెన్ని రాజ్యకార్యాలన్నా, సాహిత్య గోష్ఠులతోనూ, సంగీత కచేరీలతోనూ కాలం గడుపుతుంటే, మంత్రి ఎంత దక్షతతో రాజ్యాన్ని కాపాడాడు? సామంతు లెదురు తిరిగితే వాన్ని ఎలా యుక్తితో జయించాడు? అలాంటి మంత్రినేనా నేను అనుమానిస్తా? అవమానిస్తా!! చాలా పొరపాటు" ఘోరాపరాధం!

ఇలా తెల్లవార్లూ, ఉప్పెన్లా ఉబుకుతున్న ఆలోచనలతో గడిపారు రాజాగారు. ఇంతలో దైనికంగా తెల్లవారి పోయింది. రాజాగారు గబగబా కాలకృత్యాలు తీర్చుకుని కొత్త మంత్రికి కబురుపెట్టి, కొలువు కూటానికి వెళ్లిపోయారు.

మంత్రిగారు కొలువుకూటానికి విచ్చేశారు. రాజాగారు మంత్రిని అహ్వానించి మళ్లీ నిన్నటి రచనల్నీ సలహాదారుమంచి తీసుకుని మంత్రిగారి కిచ్చారు. మంత్రిగారు అన్నీ శ్రద్ధగా పరిశీలిస్తున్నారు. ఇంతలో సభ్యు లొక్కొక్కరే వచ్చి కూర్చుంటున్నారు. చూస్తూవుండగానే సభ కిటకిట లాడింది!

మంత్రిగా రొక పాటతీసి "ఇది ప్రభువు బహుమతి కర్హమైందనుకుంటున్నాను. తమరు గూడా చిత్తగించండి!" అన్నారు రాజాగారివంక గంభీరంగా చూస్తూ.

రాజాగా రాపాట చూడగానే గతుక్కుమన్నారు. తెల్లవార్లూ తమను ఆలోచనల్లో ముంచిన పాటే అది!

శభాష్! మీ నిర్ణయం చాలా బాగుంది. "రెండవది ఏది" అన్నారు రాజాగారు.

"మంత్రిగా రింకొకటి ఏరి "ఇది రెండవ బహుమతి" నీయ తగిందిగా వుంటుందనుకుంటున్నాను" అని రాజాగారి కిచ్చారు.

రాజాగారు దాన్ని చదివి "చాలా బాగుంది" అని మెచ్చుకున్నారు. రెండు పాటలూ చేతుల్లో పెట్టుకుని తనివితీరా చదువుతూ ఆనందంలో మునిగిపోయారు.

దాని భావ మిది: "పసి పాపలు—చందమామను చూచి సంతోషపడినట్లే—నిష్కల్మష హృదయాలతో దగ్గర చేర్చేవార్ని ఎక్కువగా ప్రేమిస్తారు. కాని, పెద్దవాళ్లు అలాకాదు. పెద్దవాళ్లు మంచివాళ్లుగా చెలామణీ కావటానికి చేస్తే కబుర్లు నమ్మి, వాళ్ల అండను చేరుతారు. వాళ్లే మంచివాళ్లని విశ్వసిస్తారు! వసిపాపలు అలా నమ్మరు. వాళ్లనిట్టే కనిపెట్టేస్తారు. అందువల్ల ఎవరు తెలివైన వాళ్ళు?!"

మంత్రిగారు లేచి రెండు పాటల్లోనూ వుండే అర్థాన్ని వివరించి "ఇంత చక్కగా వ్రాసిన ఆ బాలలకు బహుమతి ఇవ్వడానికి సంతోషిస్తున్నాను. వీరిలో యింతటి శక్తి సామర్థ్యా లుంటాయని అనుకోలేదు. వాళ్ల హృదయాలెంత సున్నితమైనవో, అంత సున్నితమైన భావాలను ఈ గీతాల్లో వ్యక్తపరిచారు. ఈ పిల్లలు ఇంకా చక్కగా చదువుకుని పెద్దవాళ్లయి దేశ శ్రేయస్సుకు పాటు పడ్డానికి, వీరికి చిరాయు రారోగ్యాలు ఆ పరమాత్ముడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. వీరికి నా హృదయ పూర్వకమైన ఆశీస్సులు" అని మంత్రిగారు వాళ్లిద్దరికీ ఒకరికి రత్నాల హారమూ, ఒకరికి ఉంగరమూ బహూకరించారు.

సభికులు హర్షధ్వనాలు చేశారు.

తరువాత మంత్రిగారిలా అన్నారు:

"పూర్వపు మంత్రిగారూ వగైరాల మీద ఏవో అభియోగా లున్నట్టు నిన్ననే విన్నాను. వాట్ని గురించి ఈ సభలోనే విచారిస్తాను. అందరూ సావధానంగా విని వెళ్లండి!" అని మంత్రిగారు లోగడ రాజాగారితో రహస్య సమావేశాలు జరిపిన సలహాదారు వగైరాలను సభాస్థలికి పిలిపించారు విచారణకు.

సలహాదారు వగైరాలు హాజరయారు. రాజాగారు కూర్చుని వింటున్నారు.

మంత్రి: "ఏమిటయ్యా మీ మీ నేరాలూ ఘోరాలు?" అని నిగ్గదీసి అడిగారు.

సలహాదారు పారిపోవటానికి వీలులేక, చెప్పుకోడానికి ధైర్యంలేక, తండర బిందర లాడిపోతున్నాడు. ఏమి సమాధానం చెప్పటానికీ తోచక, నించున్నచోటనే వీరుగారి పోతున్నాడు.

రాజాగా గ్రుగుల్లైపోయి చూస్తున్నారు.

మంత్రిగారు వాళ్లి హెచ్చరించారు.

"అయ్యా! లన్నీ అబద్ధపు మాటలే! నాటిల్లో ఎంతమాత్రమూ సత్యంలేదు. మహారాజా వారి మన్నన లందడానికే అలాంటివి పుట్టించడం జరిగింది. నిజానికి రాజకీయాలంటే రాజేమి అంటుబట్టవు. అంతుబట్టేందుకోడానికే నేనింత వరకూ ప్రయత్నించనూ లేదు" అన్నా డింతలో సేనానాయకుని దగ్గర పనిచేస్తున్న బంటు.

సభ నిశ్శబ్దంగా వారి వాఙ్మాలాలు వింటూ జరగబోయే దానికి ఆతృతపడుతోంది.

"నాకు కొంచెం రాజకీయాలు తెలుసు. కాని, నా విషయంలో కూడా ఏవీ యథార్థాలుగావు. రాజావారి మెప్పుకోసమే అన్నీ...నన్ను...క్షమించండి" అన్నాడు సలహాదారు తడబడుతూ.

మంత్రిగారు తీర్పులో ఇలా అన్నారు:

"మహాజనులారా! రాజాగారు పెద్దలలోనూ, నిన్నలలోనూ ఉండే సాదృశ్యాన్ని నిరూపించడానికే ఈ పోటీ నిర్వహించారు. అది వారి రచనలలో వ్యక్తమయింది. పిల్ల ప్రవర్తనకీ, వాళ్ల ప్రవర్తనకీ తేడా వ్యాగూపంగా కాక, క్రియారూపంగా మనకు చూపించారు. అవత్య లాడ్డంలో ఎవరు ముందూకు వస్తారో రూఢి అయిపోయింది. మంత్రిగారూ, వగైరాలు నిర్దోషులనే ఎవరెన్ని తప్పులు చేసినా రాజ్యకార్యాలు సాఫీగా జరిగిపోయాయనీ ఋజువైంది! దీనివల్ల అందరూ నిజం తెల్సుకున్నారు. నిజానికీ విషయంలో మనకు మార్గదర్శకులైనా రీ పిల్లలు. మంత్రి గారి యందు అనుమానం తీరిపోయింది గనుక, వారి విషయం దేశ ప్రజలైన మీకూ, మహారాజావారికీ ఒదిలిపెడుతున్నాను" అని వారి ఆసనంలో ఆసీనులైనారు.

"మన రాజ్యానికి గతంలో మేలుచేసిన పాత మంత్రిగారిని యథాప్రకారం ప్రధాన మంత్రిగానూ, ఇటీవలి లోజాల్లో పేరుకొన్న కశ్మలాల్ని కడిగివేసిన కొత్త మంత్రిగార్ని ఉప ప్రధానిగానూ నేటినుంచీ నియమిస్తున్నాను. మీ అందరి అభిప్రాయాలూ ఈ సభలోనే తెలియజెయ్యండి" అన్నారు రాజాగారు.

సభ సభంతా రాజాగారి నిర్ణయానికి ఆమోదసూచకంగా జయజయ ధ్వానాలు చేశారు!

ఇంతలో యువరాజాగారు సభాస్థలికి వచ్చి, సోదరులారా!

"మహారాజాగారు చక్కని పాటల్ని కడిపించారు. ఎవరెవ రెటువంటివారో తేలిగ్గా తెల్సుకోడానికి ఉపాయం బాగా పనిచేస్తుంది! ఈ పరీక్షతో మన రాజ్యంలో ఎక్కడా అవృత వాడు లుండరని నమ్మకం కలుగుతోంది. అంతే కాదు. భావి పౌరులైన బాలబాలికల్లో గూడా అలాంటి వారిక జయర్జేరరు! నా కా అభిప్రాయం పూర్తిగా నేటితో కల్గింది.

మనం ఎల్లప్పుడూ ఇలానే సాహిత్య గోష్ఠులతోనూ, గాన కచేరీలతోనూ ఆనందంగా గడుపుతామని ఆశిస్తున్నాను. ఈ పరీక్షతో రాజోద్యోగుల మీద కల్గిన అనుమానాలు నివృత్తి అయిపోయాయి. ఇందులో ప్రధాన భూమిక నిర్వహించిన మన ప్రధాన మంత్రిగార్కి నా కృతజ్ఞతాభివందన లందజేస్తున్నాను.

మన మందరమూ అన్యోన్యంగా మన రాజ్యాన్ని కాపాడుకోగలం అని దృఢంగా నమ్ముతున్నాను. ఈ సంతోష సమయంలోనే అందరికీ (మంత్రిగారిచేపు తిరిగి) మంత్రిగారు తమ స్వస్వరూపం చూపించమని వేడుకుంటున్నాను! అని యువరాజావారు వారి ఆసనంలో ఆసీనులయారు.

మంత్రిగారు తమ ఉపరి చేష్టాన్ని తీసేశారు!

రాజాగారూ, సభికులూ ఆశ్చర్యంతో చూడారు.

రాజాగారు అమాంతం సింహాసనం మీంచి లేచారు. మంత్రిగారి నాలింగనం చేసుకున్నారు. సభికుల నుద్దేశించి ఇలా అన్నారు:

"ఇంత గ్రంథం పడిపించిన పిల్లలని—రాజ్యం నించే పంపించేస్తున్నాను. ఇలాటి బాల్లు మన రాజ్యంలో ఉండతగరు! ఈ విషయంలో మనవిన్నా కల్గించిన మంత్రిగార్ని అభినందిస్తున్నాను"

సభికులు ఒక్కుమ్మడిగా హర్షధ్వానాలు చేశారు!

రాజాగారు ఆఖరుసారిగా బహుమతులు పొందిన పిల్లల్ని, ఇంతసేపూ సభలో పాల్గొన్నవారిని అభినందించారు.

అంతటితో సభ సమాప్తమైంది.

నాటినించీ ఆ రాజ్యం కళకళ లాడుతోంది. ప్రజలంతా ప్రేమానురాగాలతో మెలగుతున్నారు. రాజాగారు పండిత గాయకులనే గాక, కవిత్వంలో పిల్లల్ని గూడా సత్కరిస్తూ, వారి విజ్ఞానాభివృద్ధికి ప్రోత్సాహిస్తూ, రాజ్యాన్ని పాలిస్తున్నారు....

అదీ—ఆ నాడు జరిగిన కథ!!

1951 నాటి ఆల్ ఇండియా సర్వీసెస్ పట్వాన్ని కాశ్మీర్ రాష్ట్రానికి కూడా వర్తింపజేస్తున్న బిల్లును శుక్రవారంనాడు లోకసభలో హోం వ్యవహారాల మంత్రి శ్రీ బి. యన్. దాతార్ ప్రతిపాదించారు.

నాగ విప్లవకారులకు యుద్ధాలు అమ్మినట్లు గా అనుమానించబడిన నలుగురు స్వైనికోద్యోగులు సస్పెండ్ చేయబడినారని లోకసభలో దేశ రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కొత్త రమురామయ్యగారు ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

వ్యాసపీఠం

శ్రీ చైతన్య మహాప్రభు

రచయిత డాక్టర్ శ్రీ సంబంధాలంద్‌దాస్ భక్తిశాస్త్రి, ఎం. ఏ. పి. హెచ్. డి. బార్ ఎట్—లా.

శ్రీ గురుదేవుల ఆదేశాను సారం తాను లండన్‌లో పుస్తకాలు బ్రిటిష్ మ్యూజియం, ఇండియా ఆఫీసు లైబ్రరీలలో లభించిన సమగ్ర చరిత్ర ఆధారంగా ఇంగ్లీషులో తాను ఈ గ్రంథ రచన సాగించాలని రచయిత తన ఉద్దేశ్యంలో పేర్కొన్నారు.

మనో భక్తుడుగా, మతోద్ధారకుడుగా, ప్రవక్తగా ప్రసిద్ధి పొందిన శ్రీకృష్ణ చైతన్యస్వామి క్రీ. వ. 1486 లో జన్మించినది మొదలు 1534 లో నిర్యాణం పొందేవరకు ఆయన జీవిత విశేషాలు భక్తి సిద్ధాంతాలు సమగ్రంగా వివరించబడిన గ్రంథమిది.

గ్రంథంలో ఒక అధ్యాయంలో శ్రీ చైతన్య స్వామి భక్తితత్వం విపులంగా వ్రాయబడింది. మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు గారు ఈ గ్రంథానికి తొలి పలుకు వ్రాశారు.

క్రౌన్ సైజులో—గ్లేజ కాగితంపై సుందరంగా ముద్రించబడిన 260 పేజీల గ్రంథమిది. వెల మూడు రూపాయలు. ప్రస్తిస్థానం: శ్రీ గాడియమతం, గాడియమతం తోడ్పు, రాయపేట, మద్రాసు —4.

నేరంలోని నేర్పు

రచన: శ్రీ శాంతిసిరి.

కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి కారుదిగి పెట్రోల్ బంకునైనా వెళ్లగా అందుతోకూర్చున్న యువతి ఆ పెట్రోల్ బంక్ నౌకరు మర్రవాణ్ణి పిలిచి, దగ్గరలో వున్న పోలీసు స్టేషనైనా పిలవమంటుంది. పోలీసును పిలిచేలోపునాటే కారు వెళ్లిపోయింది. ఆ రాత్రే ఆమె హత్య చెయ్యబడింది. ఆ క్షుద్ర వాడు డిటెక్టివ్ జయదేవ్‌నుకోరిన ఆ బంక్ నౌకరు క్షుద్రవాడు ఆ తర్వాత రామారావు అనే వ్యక్తి కూడా హత్యచెయ్యబడతాడు.

డిటెక్టివ్ జయదేవ్ ఈ హత్యా రహస్యాలను అతి చాకచక్యంగా భేదించడమే ఈ నవల యితివృత్తం.

కథా సంవిధానంలోను, కథనంలోను, కొత్తదనంతో పాటు ఏ ఘట్టంలోను సన్నివేశ మగ్గకుండా డిటెక్టివ్ కథా రచయితగా పేరుపొందిన శ్రీ కాంతిసిరి అతి నేర్పుగా "నేరంలోని నేర్పును" చిత్రించారు.

1/24 డబుల్ క్రౌన్ సైజు: 80 పుటలు మూల్యం 50 నయాపైసలు. (ప్రస్తిస్థానం శాంతిసిరి(నెరుకలు): 2. భగత్‌టోఅమ్మాక్ స్ట్రీట్ మద్రాసు—24.

ఆభరణం

రచన: లా యస్—తా.

అనువాదం: శ్రీ విశ్వేశ్వరరావు.

ఇ. పి. రచయిత శ్రీ లాయస్—తా రచించిన "హాంగ్ కమింగ్" అనే విశాఖపట్నాటికు లుది అనుకృతి.

సహకార వ్యవసాయ క్షేత్రంలో మహిళా మండలి అధ్యక్షురాలు తుంగ్. ఆమె భర్త వాంగ్, దూరాన పట్టణంలో ప్రభుత్వ విద్యాశాఖలో మేనేజరు. చిన్ని పదేళ్ల పిల్ల ఆ దంపతుల కుమార్తె.

పట్నమంటే రాక రాక వాంగ్ వస్తే అంతా సంతోషిస్తారు. కాని అతను వచ్చి తమను తుచ్ఛాందమైన పనిల్లను పెళ్లాడుతానని, తుంగ్‌కు విడాకులిస్తానని పట్టుబట్టి కూర్చుంటాడు. తుంగ్ చెల్లలు ఫెన్—ఆమె భర్త జీహువా, సహకార వ్యవసాయ క్షేత్రం అధ్యక్షుడు సత్య చెప్పడానికి చూస్తాడు. విడదు. దానితో పట్నం వెళ్లి, ఆ పెద్దాడనున్న యువతితో చెప్పి ఆతన్ని అల్లరి పెట్టడానికి జయలుదేరుతారు. కథ అడ్డం తిరిగినందుకు ఆశాభంగం పొందిన వాంగ్ పెరుగెత్తుకు పోతాడు. నాటకమాగుంది.

క్రౌన్ సైజు. 63 పేజీలు. వెల: 75 నయాపైసలు. విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ.

శ్రీ చండి

రచన: శ్రీ రఘువాళ శతపతి.

ఇది జానపద సినిమాస్క్రిప్టు. ఒకరాకుమారిత మంత్రి పుత్రుని పెళ్లిచేసుకోవడానికి కారణమైన పరిస్థితులను ఆ తర్వాత సంభవించిన పరిణామాలను సినిమాస్క్రిప్టులో సీనులుగా విభజించి వ్రాయబడినది. రచన బాగానేవున్నది.

క్రౌన్ సైజు. 96 పేజీలు. వెల రూపాయ పావలా. వలయువారు: రచయిత శ్రీ రఘువాళ శతపతి. గ్రామదేవత వీధి, బరంపురం. (గంజాం జిల్లా) అని వ్రాయవచ్చు.

శ్రీమద్భగవద్గీతామృతసార సంగ్రహం

రచయిత: శాస్త్రోక్త కవితా విశారద. ఓరుగంటి నారాయణప్ప. (స్వామి శ్రీ సహజానంద).

భగవద్గీతలోని అష్టాదశాధ్యాయాల సారం పద్య రూపంలో వ్రాయబడిన చక్కని చిన్న గ్రంథం. క్రౌన్ సైజు. 64 పేజీలు. వెల: ఎనిమిది అణాలు. వలయువారు శ్రీ ఓ. నారాయణప్ప (స్వామి శ్రీ సహజానంద) రామవరపాడు, తిమ్మనచర్ల పోస్ట